# జీవన్ముక్తి

ఆవకాయపచ్చడితో-

అన్నం ఎర్రగా కలుపుకుని- అది తినేసి గుత్తొంకాయ కూరతో అరటికాయ వేపుడు నంజుకుంటూ తిని- తర్వాత కాకరకాయ పులుసు చిక్కగా కలుసుకుని అది తినేసి- పాలకూర పప్పులో బీరకాయ పచ్చడి కలుపుకుని అది తినేసి- పాలకూర పప్పులో బీరకాయ పచ్చడి కలుపుకుని తిని- పప్పు చారులో బంగాళాదుంప వేపుడు నంజుకుంటూ తినేసి- ఖాళీ అయిన నేతిగిన్నెలో ఆఖరి చుక్క వంపుకుంటూ రసం కలుపుకుని తిని- గడ్డపెరుగులో నిమ్మకాయ పచ్చడి నంజుకుంటూ తిన్నాక భార్య కోసిచ్చిన బంగినపల్లి మామిడికాయముక్కలు తినేసి-

బ్రేవ్‌మని త్రేన్చుతూ డైనింగ్ టేబుల్ దగ్గర్నుంచి లేచి- వరండాలోకి వచ్చి పడకకుర్చీలో కూర్చున్నాడు విశ్వేశ్వరరావు. భార్య ఇంతలో తాంబూలం తీసుకొచ్చి అందించింది. అందుకుని బుగ్గన బిగించి నములుతూ బయటకు చూశాడు అతను.

ఎండ నిప్పులు చెరుగుతోంది. ఇంటి ఎదురుగా కొత్తగా కడుతున్న ఇంటికి శ్లాబ్ వేస్తున్నారు. పది సంవత్సరాల పిల్లవాడు మొదలుకొని అరవైఏళ్ళ ముసలివాళ్ళ వరకూ కష్టపడుతున్నారు. అందరి శరీరాలూ చమటతో తడిసి ముద్దయిపోతున్నాయి. మేస్త్రీలు పని పురమాయిస్తూ అరుస్తున్నారు.

విశ్వేశ్వరరావు నవ్వుకున్నాడు.

అవును. వాళ్ళంతా పూర్వజన్మలో ఏదో పాపం చేసుకున్నారు. అందుకే ఈ జన్మలో ఇలా కష్టపడుతున్నారు. తనది పూర్వజన్మ సుకృతం.


అణకువగల భార్య- ప్రతినెలా పెరిగే బ్యాంక్ బ్యాలెన్స్. స్వంత ఇల్లు- బెంగుళూర్‌లో ఇంజనీరింగ్ చదివే కొడుకు. అమెరికా సంబంధం చూసి పెళ్ళిచేసి అమెరికా పంపించేసిన కూతురు- గవర్నమెంట్‌లో గెజిటెడ్ ఆఫీసర్ హోదా- జీతం కన్నా రెండింతలు వచ్చే పైరాబడి... ఇవన్నీ ఎవరికుంటాయి?


తనలాంటి భక్తి పరాయణుడికి తప్ప- దేవుడ్ని నమ్ముతాడు తను. అంతేకాదు- ప్రతిరోజూ ఉదయం పూజగదిలో నిష్టగా కనీసం ఓ గంటయినా పూజచేయందే బయటికి రాడు. ఉద్యోగంలో ప్రమోషన్ వచ్చింది దేవుడి దయ. కొడుక్కి బెంగుళూర్లో ఇంజనీరింగ్ కాలేజీలో సీటు దొరకటం దేవుడి దయ.

కూతురికి అమెరికా సంబంధం దొరకటం దేవుడి దయ. జీతంకన్నా పైరాబడి ఎక్కువ రావటం దేవుడి దయ. అణకువ గల భార్య ఉండటం దేవుడిదయ. తను పుణ్యాత్ముడు కనకనే దేవుడు తనపట్ల ఇంత దయ చూపుతున్నాడు. లేకపోతే-

## రామమూర్తి కోడూరు

అలాగే ఆ లేబర్‌వాడిలా ఎండలో కష్టపడుతూ- పచ్చడిమెతుకులు తింటూ... తనను అలా ఊహించుకోవటానికే విశ్వేశ్వరరావుకి భయంవేసింది. ఎండలు మండిపోతున్నాయి. పైగా బోల్డన్ని సెలవులున్నాయి. అన్నిటికీ మించి అసలు ఓ ఆర్నెల్లు సెలవుపెట్టి అమెరికా వచ్చి వెళ్ళమని అల్లుడు ఒకసారి ఫోన్లో బతిమాలాడు. కానీ విశ్వేశ్వరరావు ఒప్పుకోలేదు. ఆరు నెలలంటే లెక్కేసి ఎంత డబ్బు నష్టమో ఆలోచించి- ఆ ప్రతిపాదన మానుకున్నాడు. అంతగా అయితే ఒక్కసారే రిటైరయ్యాక అప్పుడు ఆరునెలలుకాదు- ఆరు సంవత్సరాలు ఉండొచ్చు. ఇంకా రిటైర్‌మెంట్‌కు నాలుగు సంవత్సరాలున్నాయి.






దేవుడు దయతలిస్తే ఇంకో ప్రమోషన్ వస్తే హెడ్ ఆఫ్‌ద డిపార్ట్‌మెంట్ కావొచ్చు.

అతనికా నమ్మకం ఉంది. అవునుమరి దేవుడికి తనంటే ప్రేమ.

"కాసేపు పడుకోవచ్చుగదండీ" భార్య వచ్చి అంది.

విశ్వేశ్వరరావు ఆమెవేపు చూశాడు.

లాభంలేదు. వయస్సు అయిపోయింది. తనకన్నా పెద్దదానిలా కనిపిస్తోంది. తన వయసుకు తగ్గట్టు కనిపించదు. అసలు వయస్సుకన్నా అయిదేళ్ళు పెద్దదానిలా ఉంటుంది.

తన డిపార్ట్‌మెంట్‌కి కొత్తగా ప్రమోషన్ మీద వచ్చిన స్టెనో ప్రశాంతీరాయ్ గుర్తొచ్చింది అతనికి. పేరు చూసి బెంగాలీ అనుకున్నాడు. కానీ కృష్ణాజిల్లా అని చెప్పింది. ముప్పై ఏళ్ళుంటాయేమో- కానీ అలా కనిపించదు. చూడీదార్‌లో పాతికేళ్ళ అమ్మాయిలా కనిపిస్తుంది. తనంటే ప్రత్యేకమైన ఇంటరెస్ట్ ఉందని తన అనుమానం. అవసరం ఉన్నా లేకపోయినా తన ఛాంబర్‌లోకొచ్చి బాతాఖానీ వేస్తుంది. తన మొగుడి బిజినెస్ గురించి చెపుతుంది. కూతురు మెడిసన్ సీటు గూర్చి బాధపడుతుంది. అసలు ఇవన్నీ తనతో చెప్పాల్సిన అవసరంలేదు.

నిండైన విగ్రహం ప్రశాంతీరాయ్‌ది-

ఎందుకో ఆమె గుర్తొస్తే విశ్వేశ్వరరావు శరీరం ఎలాగో అయిపోతుంది. ఆమెని చూసి మూడురోజులే అయినా చాలారోజులయినట్లు అనిపిస్తోంది.

"వెళ్ళండి. ఓ గంట నిద్రపోండి" అంది భార్య.

అతను లేచి బెడ్‌రూంకెళ్ళాడు.

అప్పటికే అతని భార్య ఏసీ ఆన్‌చేసి ఉంచింది. రూంచల్లగా హాయిగా ఉంది. మెత్తటి పరుపుమీద మేనువాల్చి కళ్ళు మూసుకున్నాడు విశ్వేశ్వరరావు. ప్రశాంతీరాయ్ నవ్వుతూ కనిపించింది!

సాయంత్రం భార్య చేసిన పాయసం- నేతిగారెలు తిని- టీతాగి రెడీ అయి బయటకు నడిచాడు విశ్వేశ్వరరావు.

కారు, స్కూటర్ రెండూ ఉన్నాయి. కానీ డాక్టర్ రోజూ కనీసం రెండు కిలోమీటర్లయినా నడవమని చెప్పడంతో కాలినడకన బయల్దేరాడు.

గేటుతీసి బయట కొస్తుంటే- శ్లాబ్ వేయటం పూర్తయినట్లుంది. కూలీలంతా ముఖాలు కడుక్కుని కూర్చుని అక్కడే ఉన్న టీబండి మీద టీ తాగుతూ- సిగరెట్లు తగలేస్తూ కబుర్లు చెప్పుకుంటున్నారు.

విశ్వేశ్వరరావు వారిని చూసి ముఖం చిట్లించాడు.

అసలు వీరెందుకు బతుకుతున్నారో వీరికైనా అర్థమౌతుందోలేదో అతనికి తెలియలేదు.

తినటం కోసం బతకాలి. బతకాలి గనుక తినాలి. అంతే!

సెంటర్‌కొచ్చి అక్కడ రియల్ ఎస్టేట్ బిజినెస్ చేస్తున్న ఫ్రెండ్ ఎస్పీరావ్‌తో ఓ గంటసేపు బాతాఖానీ కొట్టాడు. ఎస్పీరావ్ స్కాచ్ ఆఫర్‌చేస్తే వద్దన్నాడు విశ్వేశ్వరరావు. వారానికి ఒకేరోజు తాగాలని కండిషన్ పెట్టుకున్నాడు. ఆ దేవుడు దిగొచ్చి అడిగినా ఆరోజు తప్ప ఇంకోరోజు విస్కీ ముట్టుకోడు అతను. అది తన డిసిప్లీన్ అని గర్వపడతాడు. ఎస్పీరావ్ విశ్వేశ్వరావుని అదేవిధంగా పొగిడాడు.

ఇంకో అరగంట తర్వాత విశ్వేశ్వరరావు- ఎస్పీరావుకి చెప్పి ఇంటికి బయల్దేరాడు.

రిటైరయ్యాక తను రియల్ ఎస్టేట్ బిజినెస్ చేస్తే ఎలా ఉంటుందనే ఒక ఆలోచన కూడా ఉంది. అనవసరంగా అమెరికా వెళ్ళి రెస్ట్ పేరుతో టైం వేస్ట్ చేయటం కంటే ఇక్కడే ఉండి ఈ బిజినెస్ చేస్తే- ఎస్పీ రావులా కోటీశ్వరుడవుతాడు.

చౌరస్తా నుంచి తన ఇంటి వీధి మలుపు తిరుగుతుండగా-

సరిగ్గా అప్పుడు-

వెన్నులో విద్యుత్తు ప్రవహించినట్లయి- గుండె కలుక్కుమని- ఊపిరాడనట్లు...

ఉక్కిరిబిక్కిరవుతూ...

ఉన్నపళంగా కూలిపోయాడువిశ్వేశ్వరరావు.

అతని శరీరం చెమటతో తడిసిపోయి- ఊపిరాడక విలవిల్లాడుతున్నాడు.

"అరెరె...రేయ్ రంద్రా... ఆ బాబుగారు పడిపోయారు..." అంటూ నలుగురు వ్యక్తులు విశ్వేశ్వరరావు దగ్గరకొచ్చారు. విశ్వేశ్వర్రావు తనను పట్టుకున్న వ్యక్తిని చూశాడు. అతను తన ఇంటిముందు ఇల్లు కడుతున్న కూలీలలో ఒకడు.

"అరె- ఈ బాబుగార్రా... మనం కడుతున్న ఇంటికెదురుగా ఉన్న అయ్యగార్రా ఈయన. ఆస్పత్రికి తీసుకెళ్దాం. రేయ్ కోటిగా నువ్వెళ్ళి ఆ అమ్మగారితో విషయం చెప్పి తీసుకురా"

అని క్షణాల్లో ఆటో పిల్చి విశ్వేశ్వర్రావుని అందులో పడుకోబెట్టి ఆస్పత్రికి తీసుకెళ్ళాడు రామయ్య.

డాక్టర్ నాడి పట్టుకుని చూసి పెదవి విరిచి అన్నాడు.

"లాభంలేదు. ప్రాణం ఎప్పుడో పోయింది!"

ఇది జరిగిన మర్నాడు-

పోతూ నిల్చున్న విశ్వేశ్వర్రావు దృష్టి- ఓ వ్యక్తి మీద పడింది. అతను రామయ్య!

ఆరోజు తన ప్రాణాలు కాపాడాలని తాపత్రయపడిన వ్యక్తి! గంగాళం కన్నా పెద్దపాత్రలో నూనెపోసి- అది సలసల మరుగుతుంటే- అందులోకి రామయ్యను దింపి- వేయిస్తున్నారు యమభటులు.

రామయ్య బాధతో హృదయవిదారకంగా ఏడుస్తున్నాడు. కేకలు వేస్తున్నాడు. విశ్వేశ్వర్రావుకి ఏమీ అర్థంకాలేదు.

రామయ్య చేసిన పాపం ఏమిటి? తన లాంటి పుణ్యాత్ముడిని బతికించటానికి అతను ప్రయత్నించాడు. ఇంతకుముందు అతను ఏమైనా పాపాలు చేసినా- ఆ పాపాలన్నీ ఆ పుణ్యంతో కొట్టుకుపోవాలి- అలాకాకుండా పాపం ఇంత దారుణమైన శిక్ష ఎందుకు విధించారో విశ్వేశ్వర్రావుకి అర్థంకాలేదు.

డైరెక్ట్‌గా యమధర్మరాజునే వెళ్ళి అడగాలనుకున్నాడు కానీ ధైర్యం చేయలేక- స్వర్గానికి తిరిగొచ్చాడు.

దేవేంద్రుడు అడిగాడు.

**విశ్వేశ్వర్రావు గుండె భయంతో వేగంగా కొట్టుకోసాగింది. వెనక్కు తిరిగి వెళ్ళిపోదామనుకున్నాడు. కానీ ఓసారి చూడాలన్న కోరికను మాత్రం జయించలేక అలాగే గుండె చిక్క పట్టుకుని నెమ్మదిగా వెళ్ళాడు. నరకం ముఖద్వారంలోంచి లోపలికి చూశాడు.**

**అతనికి భయంతో ఒళ్ళు జలదరించింది.**

**అసలు అలాంటి శిక్షలు కూడా ఉంటాయని అతను ఏనాడూ ఊహించలేదు.**

ఓ ఏరియాలో ఇల్లుకడుతూ మూడో అంతస్తు నుంచి కాలుజారి కిందపడి చనిపోయాడు రామయ్య.

** ** **

అమృతం సిప్‌చేసి రంభ నడుము మీద చేయివేసి దేవేంద్రుడి దగ్గరకొచ్చి నవ్వుతూ అడిగాడు విశ్వేశ్వరరావు.

"ప్రభూ- నరకలోకం గురించి ఎప్పుడూ వినటమేగానీ చూడలేదు. తమరు అనుమతిస్తే- ఓసారి వెళ్ళి చూస్తాను."

దేవేంద్రుడు నవ్వి-

"ఇంత చిన్నకోరికా భక్తా- అలాగే వెళ్ళిరా" అన్నాడు.

రంభ- తోడు రమ్మంటే రాను పొమ్మంది. దేవేంద్రుడికి కంప్లెయింట్ ఇవ్వాలనుకుని- మళ్ళీ ఇంత చిన్న విషయానికి కంప్లెయింట్ ఇవ్వటం అనవసరమనుకుని- ఒంటరిగానే బయటికొచ్చాడు విశ్వేశ్వరరావు.

నరకం ఇంకా ఓ కిలోమీటర్ దూరం ఉండగానే-

ఏడుపులు- ఆర్తనాదాలు- కేకలు- హాహాకారాలు వినిపించసాగాయి.

విశ్వేశ్వర్రావు గుండె భయంతో వేగంగా కొట్టుకోసాగింది. వెనక్కు తిరిగి వెళ్ళిపోదామనుకున్నాడు. కానీ ఓసారి చూడాలన్న కోరికను మాత్రం జయించలేక అలాగే గుండె చిక్క పట్టుకుని నెమ్మదిగా వెళ్ళాడు. నరకం ముఖద్వారంలోంచి లోపలికి చూశాడు.

అతనికి భయంతో ఒళ్ళు జలదరించింది.

అసలు అలాంటి శిక్షలు కూడా ఉంటాయని అతను ఏనాడూ ఊహించలేదు. అలాగే భయంగా చూస్తూ తన అదృష్టానికి మురిసి

"ఎలా ఉంది నరకం?"

"నరకంలాగానే భయంకరంగా ఉంది" అన్నాడు విశ్వేశ్వర్రావు.

తర్వాత దేవేంద్రుడికి తనకొచ్చిన అనుమానం చెప్పి రామయ్యకు అలాంటి శిక్ష ఎందుకు వేశారని అడిగాడు.

అప్పుడు దేవేంద్రుడు నవ్వి అన్నాడు.

"భక్తా... రామయ్య మంచివాడు. పుణ్యాత్ముడు- కష్టజీవి. తెలిసి ఎవరికీ ఏనాడూ ద్రోహం చేయలేదు. తన శ్రమశక్తిని నమ్ముకొని బతికిన మనిషి..."

"మరి అలాంటివాడికి అంత దారుణమైన శిక్ష..." అనుమానంగా అడిగాడు విశ్వేశ్వర్రావు.

"అవును. అలాంటి రామయ్య ఓ ఘోరమైన పాపం చేశాడు. ఏంటంటే నీలాంటి పాపాత్ముడిని- దుర్మార్గుడిని- లంచాలుతిని- ప్రజల్ని నానా ఇబ్బందులకు గురిచేసిన కిరాతకుడిని- నీ స్వార్థం తప్ప ఎదుటివారి సుఖంకోసం ఓ క్షణమైనా ఆలోచించని నీచుడిని- లక్షణమైన భార్య ఉండగా- పరాయిస్త్రీ మీద మోజుపడ్డ వాడిని- ఇలాంటి నిన్ను కాపాడే ప్రయత్నం చేసి పాపం చేశాడు. ఆ పాపానికే అతనికి ఆ శిక్ష- ఆగు- నీ అనుమానం నాకు అర్థమైంది. అలాంటి పాపాత్ముడినయితే స్వర్గానికి ఎందుకొచ్చానని కదూ- కానీ అన్ని పాపాలు చేసినా- ఆఖరి క్షణాల్లో రామయ్యలాంటి మంచి వ్యక్తిపట్ల కృతజ్ఞత చూపించావు. మనసులోనే అతన్ని అభినందించావు. ఆ కాస్త పుణ్యానికే నీకీ స్వర్గం లభించింది. ఈ రోజుతో నీకీ స్వర్గం- రామయ్యకు ఆ నరకం ఉండవు. రామయ్య రేపు ఇక్కడికొస్తాడు. నువ్వు అక్కడికి వెళ్తావు. అంతే!!"



డా॥ సి. నారాయణరెడ్డి

## గజల్ లహరి - 5



ఆశల దాహం ఎపుడొ ఒకప్పుడు ఆరకపోతే యెలా
సన్నని పైట ఒకే క్షణమైనా జారకపోతే యెలా.

నలుగురి లోపల చూసీచూడని నటనలు చూపించినా
దొంగచాటుగా చెలియగుండెలో దూరకపోతే యెలా.

శక్తి కలిగినా చచ్చుగ బతికే సహనం ఎన్నాళ్లని?
దేవుడినైనా అపుడప్పుడు నిలదీయకపోతే యెలా.

జడ ప్రకృతి ప్రతినిత్యం మార్పును శ్వాసలాగ పీల్చగా
మనిషన్నప్పుడు కాలగతులతో మారకపోతే యెలా.

పైపైనే తడుముతుపోయే ఆ చూపెందుకు మిత్రమా
మోడు గుండెలో చిగురుబొమ్మలను చూడకపోతే యెలా.

వీలుకొద్ది సర్దుకుపోతుంటే విశేషమేమున్నదోయ్
ఏదేమైనా ప్రమాదాల కెదురీదకపోతే యెలా.

బాబ్బాబూ అని దువ్వితేనె మన పనులన్నీ జరగవోయ్
మొండికేసి పడివుండే గొడ్డును మోదకపోతే యెలా.

కంటికి అందని శిఖరాలెన్నో కవితల్లో పాదిగినా
చిలిపి గజల్లను ఓయి 'సినారే' చిలకకపోతే యెలా.

ఆలోచనా సంగీతమే కవిత్వం, దాన్ని మనకు భాషా సంగీతం అందిస్తుంది. - భాట్‌ఫీల్డు

మర్రి విత్తనమంత చిన్న పద్యంలో మహావృక్షమంత అనుభవాన్నివ్వగలవాడే మహాకవి.

- బైరన్